**గౌరవ శ్రీ జస్టిస్ టి.అమర్ నాథ్ గౌడ్**

**రిట్ పిటిషన్ నెం.39325/2018**

**ఉత్తర్వు:**

ఉస్మానియా జనరల్ హాస్పిటల్, హైదరాబాద్, తేది.15-07-2014 న జారీ చేసిన వైద్య ప్రమాణ పత్రము ప్రకారం, తన సర్వీసు రికార్డులో, పిటిషనరు యొక్క జన్మ తేదీని మార్పు చేయని ప్రతివాది చర్యను చట్ట వ్యతిరేకమని మరియు నిరంకుశమైనదనియు, ప్రతివాది కంపెనీలో ఉద్యోగిగా ఉన్నందున, 31-03-2017 నుండి అతని న్యాయ ప్రకారం పదవి విరమణ తేది వరకు జీతంకు ఇతర శాసనపరమైన ప్రయోజనములను చెల్లించవలెనని ఆదేశించుటకు, ప్రస్తుత రిట్ పిటిషన్ దాఖలు చేయబడినది.

2. పిటిషనరు యొక్క ప్రాజ్ఞ న్యాయవాది శ్రీ. సి.హెచ్ వెంకట రామన్ మరియు ప్రతివాదులు నెం.లు 1 నుండి 3 ల సింగరేణి కాలరీలా స్టాండింగ్ కౌన్సిల్ శ్రీ జె. శ్రీనివాస రావులు అలకించబడినారు.

3. ఖమ్మం జిల్లా, కొత్త గూడెం, గౌతమ్ ఖని మొదటి ప్రతివాది కంపెనీలో సర్వీస్ లో చేరి మరియు టిండోల్ గా పని చేసినట్లు మరియు అతని సోదరుడు కూడా ప్రతివాది కంపెనీలో

పని చేస్తున్నట్లు, అతను తన కన్నా 5 సంవత్సరములు పెద్ద వాడనియు, కానీ కంపెనీ రికార్డులలో తన వయసు 03-07-1962కు బదులు 20-03-1957గా తప్పుగా గుర్తించబడినదనియు, పిటిషనరు యొక్క కేసు. బదిలీ ధృవ పత్రముల ప్రకారం 03-07-1962 అనునది పిటిషనరు యొక్క అసలు పుట్టిన తేది.20-03-1957గా ఉన్న పుట్టిన తేదీని గుర్తించిన తరువాత, తన సర్వీస్ రిజిస్టరులో తన పుట్టిన తేదిని సరి చేయుట కొరకు ప్రతివాదికి దరఖాస్తు చేసెను. 03-09-2013న తన వయసు నిర్ధారణ కొరకు, వయసు నిర్ధారణ కమిటీ ముందు హాజరు కావలెనని, పిటిషనరును ప్రతివాదులు ఆదేశమిచ్చినారు మరియు ఆ తదుపరి వారు, సూపరింటెన్ డెంటు, ఉస్మానియా జనరల్ హాస్పిటల్ హైదరాబాదుకు, ఫోరెన్సిక్ మెడికల్ డిపార్టు మెంట్ ద్వారా 25-06-2014న పిటిషనరు యొక్క వయసు నిర్ధారణ కొరకు సూచించినారు.

సదరు హాస్పిటల్ అధికారులు 15-07-2014న పిటిషనర్ను పరీక్షించినారు మరియు

09-07-2014 న లేఖ ద్వారా 15-07-2014 నాటికి పిటిషనరు వయసు 55 సంవత్సరములని తెలిపినారు. కానీ, సదరు హాస్పిటల్ నుండి లేఖ అందుకున్న తర్వాత కూడా ప్రతివాదులు దానిపై స్పందించలేదు.అందువలన, 21-03-2017న తాను 30-07-2017న పదవి విరమణ చేయవల్సినందున తన సర్వీసు రికార్డులో పుట్టిన తేదిని

సరిదిద్ధవలెనని కోరుతూ ప్రతివాదికి, పిటిషనరు దరఖాస్తు చేసెను. కానీ, ప్రతివాదులు, సర్వీసు రికార్డు లో తన పుట్టిన తేదీని సరిదిద్దలేదు.

4. ప్రతివాది కంపెనీకి చేసిన కోరిక మేరకు, వారు పరిగణించి, మెడికల్ కౌన్సిల్కు సూచించినరానియు మరియు ఫోరెన్సిక్ మెడిసిన్ అభిప్రాయం ప్రకారం మెడికల్ కౌన్సిల్ నిర్ధారించినట్లుగా 15-07-2014 నాటికి పిటిషనర్లు వయసు 55 సంవత్సరములు, మరియు అదే బలిమిపై, సకల సర్వీసు ప్రయోజనములకు పిటిషనరు అర్హుడని పిటిషనరు యొక్క ప్రాజ్ఞ న్యాయవాది వాదించెను.

5. జన్మదిన ధృవీకరణ పత్రము గాని, లేక ఎటువంటి రుజువుగా, సర్వీసులో

చేరినప్పుడు సమర్పించలేదని, మరియు సింగరేణి కాలరీ యొక్క, జన్మదిన నిర్ధారణ కమిటీ పిటిషనరును పరీక్షించిన మీదట, పిటిషనరు యొక్క వయసు 25 సంవత్సరములుగా నిర్ధారించబడినది మరియు ఆ ప్రకారంగా 28-04-1982న ఆయన నియమించబడినాడు. మరియు అతను సర్వీసులో చేరిన నాటి నుండి 20-03-1957 అతని పుట్టిన తేదిగా గుర్తించబడినదని, ప్రతివాది కంపెనీ యొక్క ప్రాజ్ఞ న్యాయవాది నివేదించెను.

6. 29-02-2016 మరియు 28-02-2017, ఒక సంవత్సరం ముందస్తు నోటీసులు మరియు ఒక నెల ముందస్తు నోటీసులను కూడా ప్రతివాది కంపెనీ జారీ చేసేననియు మరియు దానిని పిటిషనరు స్వీకరించెననియు ప్రాజ్ఞ స్టాండింగ్ కౌన్సిల్ కొనసాగింపుగా నివేదించెను.

7. కారణాలు పిటిషనరుకే బాగా తెల్సి యుండాలి. మొదటి సారి 14-02-2013 అతను బదిలీ ధృవ పత్రం మరియు 03-07-1962 పిటిషనరు పుట్టిన తేదిగా పేర్కొనుచూ ప్రైవేట్ స్కూల్ నుండి విద్యాభ్యాసము ధృవ పత్రమును పొందెను. మరియు దాని బలిమి మీద ప్రతివాది కంపెనీ వైద్య సిబ్బందిని అతను ఆశ్రయించెను మరియు సంబంధిత మెడికల్ ఆఫీసరు సరైన పరిజ్ఞానం, లేకుండా, ఉస్మానియా జనరల్ హాస్పిటల్ హైదరాబాద్ వయసు నిర్ధారణ కమిటీకి పొరపాటుగా సూచించినారు మరియు డాక్టర్లు పిటిషనరును పరీక్షించి, పిటిషనరు వయసు 55 సంవత్సరములుగా తెలియ చెస్తూ పిటిషనరు పక్షాన ధృవ పత్రాన్ని జారీ చేసెను.

8. ప్రతివాది కంపెనీ కట్టుబాటు ప్రకారం, ప్రతివాది కంపెనీకి చెందిన వైద్య బృందం పిటిషనరును ఉస్మానియా జనరల్ హాస్పిటల్ కు లేక ఏ ఇతర హాస్పిటల్ కు సూచించ వల్సినది కాదు మరియు సూచించబడిన డాక్టర్ చేసిన తప్పిదమును పిటిషనర్ లబ్ధి కొరకు వినియోగించరాదు. పైగా, పిటిషనరు 31-03-2017న పదవీ విరమణ చేసియున్నాడు

మరియు షరతులు లేకుండానే అన్ని ఆఖరి ప్రయోజనాలు స్వీకరించెను.

9. రామ్ బ్రీచ్ యాదవ్ (మృతుడు) వారసులు మరియు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, ఖమ్మం డిస్ట్రిక్టు మరియు ఇతరులు **అను ఈ కోర్టు యొక్క తీర్పుపై ప్రాజ్ఞ**

**స్టాండింగ్ కౌన్సిల్1 ఆధారపడేను. అందులో, కోర్టు చెప్పింది ఏమంటే, సర్వీసు ఆఖరిలో పుట్టిన తేదిని** సరిదిద్దు ఎటువంటి ప్రయత్నము అనుమతించబడదు మరియు మూడు దశాబ్దాల పాటు అతని పుట్టిన తేదీ గురించి ఏ వివాదము లేవనెత్త లేదు మరియు రెండు లేక మూడు సంవత్సరాలలో అతను రిటైర్ కానుండగా పుట్టిన తేదీ దిద్ధుబాటును పిటిషనరు కోరెనని వాదించెను.

10. ప్రాజ్ఞ స్టాడింగ్ కౌన్సిల్ స్టేట్ ఆఫ్ తమిళనాడు మరియు టి.వి. వేణు గోపాలనన్2 అను సుప్రీం **కోర్టు తీర్పుపై కూడా ఆధారపడెను, సర్వీసెస్ రికార్డులో** నమోదు చేయబడినప్పుడు మరియు సర్వీసులో ఉండగా సర్వీసులో సరిదిద్దుటకు ఎట్టి ప్రయత్నము ఉద్యోగి చేయలేదని, ఆ తరువాత కాలంలో ప్రవేశపెట్టిన ఎటువంటి సాక్ష్యము ఉపయోగపడదని, అందులో పేర్కొనబడినది.

[1] 2018 (2) ఏఎల్ డి 249

[2] 1994 (6) ఎస్ సి సి 302

11. రికార్డును చూసిన దానిని బట్టి, అనుకున్నట్లు గానే, పిటిషనరు 03-07-1962 తన పుట్టిన తేదిగా చెప్పియుండి, 28-04-1982లో సర్వీసులో చేరి యుండి, 2013 వరకు దానిని ఎదుర్కొనుటకు ఎన్నడు ఎన్నుకొనలేదు.

20-03-1957 నుండి 03-07-1962గా తన పుట్టిన తేది దిద్దుబాటును కోరుతున్న, 30 సంవత్సరములు పైగా సర్వీసు చేసియున్న పిటిషనరు యొక్క ప్రవర్తనను బేరీజు వేయలేము.తన పదవీ విరమణ గురించి తెలియచేస్తూ ప్రతివాది కంపెనీ జారీ చేసిన ఒక సంవత్సరం ముందస్తు నోటీసు లేక ఒక నెల ముందస్తునోటీసు పిటిషనరు సవాల్ చేయలేదు. భారత రాజ్యాంగము, ఆర్టికల్ 226 క్రింద, తన సర్వీసు చివరిలో, సమస్త లోపములలోను, సహాయము కోరుతూ పిటిషనరు ద్వారా అవకాశ వ్యాజ్యమునకు దిగినట్లు కన్పించుచున్నది.

12. కేసులోని వాస్తవములు మరియు పరిస్థితుల పరిగణనలో మరియు ప్రాజ్ఞ స్టాండింగ్ కౌన్సిల్ యొక్క నివేదనల దృష్ట్యా రిట్ పిటిషన్ కొట్టివేయబడుటకు అర్హమైనది.

13. ఆ ప్రకారంగా రిట్ పిటిషన్ కొట్టివేయబడినది. ఖర్చుల కొరకు ఉత్తర్వు లేదు. ఏవైనా ఇతర పిటిషన్లు పెండింగులో ఉన్నట్లయితే అవి ముగించబడినవి.

.................................................

**టి.అమర్ నాథ్ గౌడ్, న్యాయమూర్తి**

తేదీః 25.02.2021